# గమ్యం

—'అపర్ణ'



సౌందర్య లహరితో ఊగించిన సాయం త్రాలు ఎంత కమ్మనివి! తొలి రోజు ల్లోని ఆ పరిచయం క్రమంగా స్నేహంగా మారి, చొరవ పెరిగి ఒకరితో ఒకరు జీవితాన్ని పంచుకోవాలని ఆరాట పడ్డారు. ఇరువైపులా పెద్దలుకూడా మెచ్చి అంగీక రించారు. సెకండియర్ పరీక్షలు వ్రాసి తిరిగి అతడు వాళ్ళ ఊరు వెళ్ళబోయే టప్పుడు తన గుండె లెంత గుబులయి పోయినాయి! బయలుదేరేముందు మసక వెన్నెట్లో శివాలయం గుడి మలుపులో పున్నాగచెట్టు నీడన తన్ను దగ్గరగా తీసుకుని నుదుటను తాకిన అతడి పెదాల స్పర్శలోని వెచ్చదనానికి ఆ . . . తరవాత తన మన సెంత అల్లరి పడి పోయింది! సెలవులు ఎంత తియ్యని బాధతో గడిచాయి! మూడవ సంవత్స రంలో హాఫియర్లీ పరీక్షలు ముగించిన ఆ రోజు రాత్రి. . . చీకటి అననిక వెనక తన జీవితం చిక్కిన రక్కసి రాత్రి . . . షోకేసులో బొమ్మగా మిగిల్చి, తృప్తిగా తెల్లారిన రాత్రి.

నిర్లిప్తత ఆవరించిన జీవితంలో నిధిలేని రాజీ కుదుర్చుకుని తెల్లారిస్తున్న రోజుల్లో... గంటల్లో... తన ఆశ, తన కల, తన అనుబంధం, తన జీవితార్థం,

# నక్షత్రాల జల్లు

## గుంటూరు శేషేంద్రశర్మ

ఎక్కడిదో చెట్టు ఒకట వెలుగెత్తి పిలిచింది
చల్లటి తన నీడ పూల పాటగా పరిచింది —
పిట్ట ఒకటి సీలిమలో ఏందుప్పగా మారింది
కష్టపడే భూమిమీద కంటనీరు చారింది —
తోటల్లో ద్రాక్షపండు ఎండ త్రాగి బలిసింది
పన్ను తగిలితే చాలు రసము ప్రవ్వి పడుతుంది —
చేతులెత్తి గ్రీష్మానికి చెమట చెట్టు మొక్కింది
గగనానికి ఇంద్రధనుసు కలగాలని కోరింది —
గుండె ఇచ్చి గాయాలను మనసు కొనుక్కున్నది
బ్రతుకు సంతరో చివరకు పాటసారి అయినది —
రాత్రుల్లో వీచే నక్షత్రాల జల్లుల్లో
కలలు దాలజాలికలై గంతులు వేస్తున్నవి
తిమిరలహరిలో పడవలు తేలిపోవుచున్నవి. ★

"మళ్ళీ ఎన్నాళ్ళకి చూశాను, అమ్మలూ!" లలిత చేతిలోని సూట్‌కేసు అందుకుంటూ ఆపేక్షగా పలికాడు గౌరీపతి. కళ్ళజోడు వెనక అతడి కళ్ళు ఆర్ద్రమయ్యాయి.

ఎంత మారిపోయారు మామయ్య! వయస్సు మించి పండిపోయాడు. లాల్చీ, పైజామా, ఓవర్ కోటులో మూర్తీభవించిన బెంగాలీబాబులా ఒట్టంగా పెంచిన నెరిసే నెరియని గెడ్డాలు, మీసాల వెనక నుంచి ఋషిలా ఉన్నాడు. "బాగున్నావా, మామయ్యా?"

"ఓ, నిక్షేపంగా! మీ నాన్న నిన్నే పట్నాన వదిలి పెట్టి పంపిస్తానని ఉసుకో లేదు. పెళ్లిగాక పూర్వమేనిని చిన్నప్పుడు ఎండా వానా వడిపొచ్చిన్నప్పుడు అట్ల ఆశ్లగా గెంతులేసినట్లుగా అడాలనిపిం చింది."

మామయ్య మాటలు మారలేదు. ఆ సరదా, చలాకీతనం మారలేదు. పిల్లలకే కాదు తెలియని పిల్లల ఆటలు, పెద్దవాళ్ళలు మామయ్యకు తెలుసు. తన చిన్నప్పుడు సాయంత్రం పూట పిల్ల లందర్నీ చేర్చి ఎన్ని ఆట లాడించేవాడు! ఎన్ని సమ్మోహనమైన రాజుల కథలు చెప్పేవాడు! స్మృతికి తెచ్చుకుంటే అవన్నీ నిన్నటివిలా తంపిస్తాయి.

"అన్నట్లు ఓ చక్కని అత్తయ్యను తీసుకొస్తానని పిల్లల్ని ఎప్పట్నుంచో ఊరిస్తున్నాను. నువ్వు గడపలో అడుగు పెట్టేసరికి స్వాగత మివ్వడానికి ఎన్ని కళ్ళు ఎదురు చూస్తుంటాయో నువ్వే చూస్తావు." మామయ్య మాటలకు ప్రతికరింతగా చూసింది లలిత. ఎన్నాళ్ళకి తన కోసం నిరీక్షించే కళ్ళలోకి చూడ బోతూంది!

ప్లాట్‌ఫారమ్ దాటి బయటపడి ఒక్కొ మాట్లాడుకుని మెల్లగా బయలుదేరా రిరువురు.

పచ్చని పొలాలు. ఒట్టొ ఎత్తయిన కొండలు. చిన్న చిన్న పిల్లనాగులు. మబ్బు తునకలు విడగా నీలిమ దాలుస్తూన్న ఆకాశం. కొండల దిగువ పడి ఎడని ఎండపొడ. ఆ నీడను అక్కడక్కడా నిలిచి పచ్చిక మేస్తూన్న తెల్లటి ఆవులు. ఎప్పుడో తనూ, హరితా కలిసి సుధేందు రాయ్ 'ఉపహార్' చూసిన రోజుల్లో "కళాకారులకు బహిఃప్రపంచం ప్రాణం. అందుకే బాపు తన చిత్రకల్పనలన్నీ ప్రకృతి ఒడిలో పండిస్తాడు" అన్న హరిత మాటలు గుర్తొచ్చాయి లలితకు, పరిసరాల్ని గమనిస్తున్నప్పుడు.

"ఇదుగోనర్రా మీ అత్తయ్య!" అంటూ లలితను చూపించాడు గౌరీపతి గుమ్మంలో అడుగు పెట్టడంతోనే. చుట్టూ చేరిన పిల్లల కేసి ఓ మారు చూసింది లలిత. నాలికత లేని పెదిరాలు. జిడ్డోడుతున్న ముఖాలు. చెల్లాచెదు పోగులు. మెడలలో పూసల దండలు. మోచేతులపు రాగి తాయెత్తులు. చిమిడి ముక్కులు. చిరుగుపట్టిన గుడ్డలు. రకరకాల గుడ్డలు అడ్డదిడ్డంగా కలిపి కుట్టిన గౌనులు. కొటున్నటిని మింపించే ఏమీ తెలియని అమాయకమైన మెరు స్తున్న కళ్ళు. లలితచూరా సెప్పి మాట్లాడ లేదు.

"ఆనవ్యాంగా ఉన్నట్టుంది కదమ్మలూ?" అన్నాడు గౌరీపతి, లలిత మౌనాన్ని అర్థం చేసుకున్నట్టుగా.

"లేదు, మామయ్యా! కట్టే పెట్టె ఆ కళ్ళలోని లేతదనం ఎంత చూసినా తనివి తీరడం లేదు." పలికింది లలిత, తన బాస్కెట్లోంచి బిస్కెట్ల పెకెట్ తీసి బిస్కెట్లు పిల్లలకి పంచుతూ.

"అదే వాళ్ళకు గొప్ప సౌందర్యం, అమ్మలూ!" అంటూ ఆప్యాయంగా లలిత భుజం మీద చేయేసి లోపలికి నడిపించాడు గౌరీపతి.

ఆ ప్రాంతానికి నాలుగు మైళ్ళ దూరంలో ఓ చిన్న పట్టణం ఉంది. నిత్యావసర వస్తువులు వారాని కోమారెళ్ళి తెచ్చుకుంటారు అక్కడి వాళ్ళు. నెలకు రెండు మార్లు మామయ్య పిల్లలందర్నీ వెంటబెట్టుకుని నగరంలోని వింతలు, విశేషాలు, మంచి సినిమాలు చూపిస్తుం టాడు. ఓ సంవత్సరం నుంచి ఆ పట్టణం మునిసిపాలిటీవారు కొంత గ్రాంటు, కొన్ని పుస్తకాలు శాంక్షన్ చేశారు మామయ్యకి. ఇలాటి కార్య క్రమాల్లో ఉత్సాహం ఉన్న ఓ డాక్టరు పది రోజులకో మారు వచ్చి పిల్లల్ని పరీక్ష చేసి పోతుంటాడు. ఆరోగ్యం కోసం కొంతమంది మారాజులు అక్కడి రెండు నెలల తరబడి ఉంటుంటారు. ఇప్పుడు వచ్చిన నెల రోజుల్లోపల లలిత మామయ్య ద్వారా తెలుసుకున్న విశేషాలు. వచ్చిన రెండో వారంలో వాతావరణం మార్పు లలితమీద పని చేసి దగ్గు, పడిసెం పట్టాయి. తరవాత మెల్లగా నిమ్మళించాయి.

తను వచ్చాక మామయ్య మంచి భోజనం చేయగలుగుతున్నాడు. సాయం త్రం పూట మంచి మంచి పుస్తకాలు చదివి వినిపించేవాడు లలితకి. తనకు తెలియకుండానే పరిసరాల్ని అలవాటు చేసుకుంది. ముఖ్యంగా సౌమిత్రి పరిచయం తన్ని చాలా మార్చేసింది. జీవితం పట్ల ఆలోచికమైన అవగాహనను పెంచింది. సౌమిత్రి స్నేహం — ఓ గొప్ప అనుభూతి!

"ఇతను సౌమిత్రి. నా సాయంత్రా ల్లోని సౌందర్యం, సరదాల్లోని సంతోషం, ఆలోచనల్లోని జీవం, కొంతకోయిన నా జీవితంలో చేమర్చిన అనుబంధం" అంటూ పరిచయం చేశాడు మామయ్య వ్యక్తిని గౌరీపతి. లలిత ఎప్పుడూ పదిరోజుల క్రిందట.

మామయ్య చెప్పిన వ్యక్తి కేసి ఆతిశయంగా చూస్తుండిపోయింది లలిత. అప్రయత్నంగానే గౌరవాన్ని కలిగించే వ్యక్తిత్వం. గంభీర్యం. ఎప్పుడూ అల్లరి పడుతూ చూసే పిల్లల్ని పలకరించే స్వరం.

"అది మాస్టారి అభిమానం. నేను ఉద్యోగ కాకి నిగాడ్డి నగట చిన్న లోకం దాటివా, నిజంగా గాయలు పాడిన వాడు. ఉత్త స్పెషల్ మాయావ్."

"ఫరవాలేదు. ఇంకే ని ఉన్నద్యం మ్రం నుయిపాల ని చెప్పటం."

మామయ్య మాటలకు నవ్వుకున్నా రూ లిరు.

"మాస్టారూ! మీరు మొన్న పిల్లల్ని ట్రెఫికోసం ఉన్నారు" అన్నాడు సౌమిత్రి, మామయ్య కోసం పిచ్చిడం పూర్తికాకుండానే.

"మరి ఇప్పుడు లోతుపాతులు, ఇవి వివర కాలం. లలిత నా కోడలు. 'గుడ్ నెస్' అని పదానికి అర్థం. బి. ఎ. చదువుకుంది. డిగ్రీ చెయ్యమని ఎంత నచ్చజెప్పినా విన్లేదు. నా దగ్గర ఉన్నప్పుడు ఇంత ఇదయింది. కోసే కొంత సాహిత్యపు విషయాల్లో కొద్ది ఇంటరెస్టు." సిగ్గుగా తల దించుకుంది మామయ్య మాటలకు.

"వెరీగుడ్, మాస్టారూ. వసుకి ఏదో ఒక కంపెనీ అప్పుడాలేడ!" అన్నాడు సౌమిత్రి ఉత్సాహంగా.

"చూడండి, లలితగారూ, అభిరుచి కోసం ఎమ్. ఎ. తెలుగు చదివాను. లౌకిక జీవనం కోసం ట్యుటోరియల్ కాలేజీలో ట్యూటర్‌గా రాజీ పడ్డాను. రొన్నుంచి రెండు రోజుల కోసమైనా ఇక్కడి కొచ్చి మాస్టారితో గడపక పోతే నాకు తోచదు మరి." క్షణకాలం పరిచయంతో నదురూ బెదురూ లేకుండా ఎంత చొరవగా మాట్లాడుతున్నాడు! ఎందుకో ఎబ్బెట్టు తోచలేదు అతడి ధోరణి లలితకి. ఇంకా ఇంకా అతడి మాటలు వినాలనిపించింది.

ఆ తరవాత దొర్లిపోయిన రోజుల్లో లలిత అతడి మాట వెన్నో విన్నది. తన నెన్నో చెప్పింది. బలవంతంగా విడిచిపెట్టిన అభిరుచు లెన్నో లలిత అతడితో కలబోసు కుంది.

బుచ్చిబాబు కథలు, అరుద్ర అంత్య ప్రాసల సొగసులు, బాపూ బొమ్మలు, సైగల్ పాటలు, ఫాలీ మిస్త్రీ కెమెరా అందాలు, విజయానంద్ సినిమాలు, సోఫియా లారెన్ హిస్ట్రియానిక్ టాలెంట్స్, రాజా భరతన్ జర్నలిజం, సద్యూచ్ హాండోలిన్ బిట్స్. . ఎన్నో

